నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
8 నవంబర్ 2023
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# జేఈఈ మెయిన్-2024 మోగిన నగారా!

దేశంలోనే అత్యంత క్రేజీ పరీక్షగా పేరుగాంచిన జేఈఈ మెయిన్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పరీక్ష ద్వారా ఎన్ఐటీ, ఐఐఐటీ, సీఐఎఫ్‌టీలలో బీఈ/బీటెక్ ప్రవేశాలు కల్పిస్తారు. అంతేకాకుండా ఈ టెస్ట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా సుమారు 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అనుమతిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వచ్చిన ర్యాంక్‌ను బట్టి ఐఐటీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. సుమారు పదిలక్షల మంది రాసే ఈ పరీక్ష అర్హతలు, పరీక్ష విధానం తదితర వివరాలు సంక్షిప్తంగా...



## జేఈఈ (మెయిన్)-2024

- జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్.
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), సెంట్రల్లీ ఫండెడ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్ (సీఎఫ్‌టీఐ)లలో అండర్ గ్రాడ్యుయేట్ (బీఈ/బీటెక్) కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఎంట్రన్స్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుంది.
- జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన సుమారు 2.50 లక్షల మందిని ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అనుమతిస్తారు.
- జేఈఈ (మెయిన్)లో రెండు పేపర్లు ఉంటాయి
- పేపర్-1లో బీఈ/బీటెక్‌లో ప్రవేశాలు కల్పిస్తారు
- పేపర్-2లో అర్హత సాధించిన వారికి బీఆర్క్, బీప్లానింగ్‌లో ప్రవేశాలు కల్పిస్తారు
- ఈ ఎంట్రన్స్‌ను రెండు సెషన్లలో నిర్వహిస్తారు
- ఏ సెషన్‌లో ఎక్కువ స్కోర్/పర్సంటైల్ సాధిస్తే దాన్నే తుది ర్యాంకింగ్ కోసం పరిగణనలోకి తీసుకుంటారు

## ఎవరు అర్హులు ?

- గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్ లేదా 10+2 పరీక్షలో ఉత్తీర్ణులు లేదా ప్రస్తుతం సెకండియర్ పరీక్షలు రాస్తున్నవారు అర్హులు
- 2022, 2023లో ఇంటర్ ఉత్తీర్ణులైన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- 2021కి ముందు పరీక్ష ఉత్తీర్ణులైన వారు జేఈఈ మెయిన్ 2024 పరీక్ష రాయడానికి అర్హులు కారు.
- పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు

**నోట్:** జేఈఈ మెయిన్‌లో ఎంత ర్యాంక్ వచ్చినా ఇంటర్‌లో మాత్రం 75 శాతం మార్కులు లేదా ఆయా బోర్డుల్లో టాప్-20 పర్సంటైల్‌లో ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయితే 65 శాతం మార్కులు తప్పనిసరి.

**మొదటి సెషన్**

- జేఈఈ మెయిన్-2024 పేపర్-1లో 2024, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 మధ్య నిర్వహిస్తారు

**సెకండ్ సెషన్**

- రెండో సెషన్‌ను 2024, ఏప్రిల్ 1- 15 మధ్య నిర్వహిస్తారు

## పరీక్ష విధానం

- పేపర్-1లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఇస్తారు
- ఈ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహిస్తారు
- ఆబ్జెక్టివ్ టైప్- మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ (ఎంసీక్యూ), న్యూమరికల్ క్వశ్చన్స్ ఇస్తారు
- మొత్తం 90 ప్రశ్నలు ఇస్తారు. 75 ప్రశ్నలకు సమాధానం రాయాలి
- మ్యాథ్స్-25, ఫిజిక్స్-25, కెమిస్ట్రీ-25 ప్రశ్నలు రాయాలి
- ఒక్కొక్క ప్రశ్నకు 4 మార్కులు. నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు ప్రశ్నకు ఒక మార్కు కోత విధిస్తారు
- న్యూమరికల్ ప్రశ్నలు పది ఇస్తారు. వీటిలో ఏవైనా ఐదు రాయాలి. పరీక్షను తెలుగు, ఇంగ్లిష్‌తో సహా మొత్తం 13 భాషాల్లో నిర్వహిస్తారు.

**నోట్:** బీఆర్క్, బీప్లానింగ్ పరీక్ష విధానం వెబ్‌సైట్‌లో చూడవచ్చు

NATIONAL TESTING AGENCY

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 30
- **వెబ్‌సైట్:** https://jeemain.nta.ac.in

**రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్/సికింద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్